
తియ్యాటి బహుమతి పొందిన మరో రచయిత్రి కథ, కథకి, (ముఖ్యంగా కథానికకి) కావల్సిన కొసమెరుపు లేకపోయినా, ప్రస్తుతం చాలామంది తమ జీవితంలో ఎదుర్కొంటున్న శూన్యాన్ని, ఎక్స్‌ట్రా మారిటల్ రిలేషన్స్ గురించి ధైర్యంగా చర్చించిన కథ కాబట్టి ఎన్నిక చేశాము. మాకు తెలిసినంతలో తెలుగు పాఠకులకి ఇదో కొత్త(బోల్డ్) చర్చ.

# కొండల్లో గోదారి

## కె. విజయలక్ష్మీశర్మ



"సారథిని చూడకపోతే, తనతో మాట్లాడకపోతే పిచ్చిపట్టినట్టుగా ఉంటుంది నాకు. నవ్వకు మరి,

సారథి ఎంత మంచివాడో తెలుసా, నేనంటే చాలా అభిమానం, నేనెలాంటి చీరయినా కట్టుకోనీ, ఎంతో బాగుంది అంటాడు."

"ఏం కట్టుకోకపోతే యింకా బాగుంది అంటాడేమో!"

"నీకంతా తమాషాగా వుంది కదూ" బాధగా అంది అరుణ, ఫోర్క్‌తో విజిట



బుల్ ప్రైడ్‌రైన్‌ని కెలుకుతూ. నేను కాటన్‌సారీ కట్టుకున్నా, షిఫాన్ కట్టుకున్నా, జడ వేసుకున్నా, ముడి చుట్టుకున్నా, ఆ మనిషి దగ్గరనుంచి, కాంప్లిమెంటు అలాఉంచి, కామెంటు కూడా రాదు."

"నీకెలా చెప్పాలో తెలియడంలేదే అరూ యింకో ఆరేడు ఏళ్ళుపోతే, నీ కూతురే ఇటువంటి సమస్యతో నీ ముందుంటుంది. అయినా ఆ సారథికన్నా బుద్ధి ఉండక్కర్లా, ఇలాంటి వెధవ పనులు చెయ్యడానికి, నలభయ్యో వయస్సులో పడబోతున్నాడేమో కూడా" టమాటో సాజ్ ప్లేటులోకి వంచుకుంటూ కొంచెం కోపంగానే అన్నా.

"ఇందులో సారథి తప్పేంలేదు సరూ, నిజం చెప్పాలంటే, నేనే తనని ఒక విధంగా ఎంకరేజ్ చేసేననుకుంటా. చాలా రోజులుగా, నా కెందుకనో, ఒక మగ ఫ్రెండ్ కోసం ప్రాణం తహతహలాడుతూంది. నన్ను మెచ్చుకునే మనిషి, నేను కావాలనుకునే మనిషి, నా అభిరుచులు, అలవాట్లు ఇష్టపడే మనిషి, ముఖ్యంగా నాగురించి కన్‌సర్న్ (Concern) అయే మనిషి కావాలనిపించేది, ఇటువంటి సమయంలో సారథి మన ఆఫీసుకి రావటం జరిగింది. నువ్వు చూసేవుగా సారథి ఎంత డీసెంట్‌గా ఉంటాడో!"

"ఏమో! నేనంత ఇదిగా ఎప్పుడూ అబ్జర్వ్ చెయ్యలేదు, ఎప్పుడూ, చాలా ట్రిమ్‌గా మాత్రం ఉంటాడు సారథి మీద నాకెలాటి అభిప్రాయం లేదన్న విషయాన్ని వ్యక్తం చేస్తూ అన్నాను.

ఎకు చెప్పలేదుగాని, రవిలో ఈమధ్య చాలా మార్పు వచ్చింది. డ్రింకు ఉంటే గాని రోజు గడవదు తనకి, ఆ వాసనంటే వాంతి వస్తుంది నాకు, కనీసం నెలకో సారయినా పిల్లలని తీసుకుని, ఎక్కడికన్నా వెళ్ళి. ఈ రొటీన్‌లైఫ్ నుంచి బయటపడాలి అంటాన్నేను. ఆయన మాత్రం, వాళ్ళ ఫ్రెండ్స్‌కంపెనీ విడిచిపెట్టి, ఏ ఒక్క సెలవురోజూ మాతో గడపడానికి ఇష్టపడరు వస్తున్న కన్నీళ్ళనీ కంట్రోల్ చేసుకుంటోంది అరుణ.

"కారణాలేమైనాగానీ, నువ్విలా 'ఇన్‌వాల్వ్' అవడంనాకేంనచ్చలే మనం సక్రమంగా ఉన్నన్నాళ్ళు, ఆఫీసులోగాని బయటగాని ఎవరేమనకున్నా, మనం హాయిగా నవ్వేసి, తలెత్తుకు తిరగగలిగేవాళ్ళం. మనమీదలేనిపోని నిందలు వేసినా, పట్టించుకునేవాళ్ళం కాదు, ఎందుకంటే మనకి, మన అంతరాత్మకీ తెలుసు, మనం ఎలాటి వాళ్ళమో, కానీ ఇప్పుడు అలా ఉండగలమా! మనం ఒక తప్పుడు పని చేస్తున్నప్పుడు, అది ఎవరైనావేలెత్తిచూపిస్తే మనంభరించమే. అది మానవనైజం, నిజం అంత భయంకరమైంది."

"నన్నిపుడేం చేయమంటావో చెప్పు" కంఠంలోని మార్పే చెప్తూంది. ఆమెనెంతగా ఈ విషయం కదిలిస్తూందో.

"అరూ, నీకో సంగతి చెప్పనా" అనునయంగా అడిగేను.


"ఏమిటన్నట్లు" తన అందమైన కళ్ళని ఎత్తింది అరుణ. బహుశ ఆమె అందం, సున్నితమైన మనసు, అటు పెద్దరికాన్ని తెచ్చిపెట్టక ఇటు చిలిపి వయసు, చిన్నతనం అని అనుకుందికీ వీలుకాక మధ్యస్థంగా ఊగిసలాడే వయసు, యివన్నీ కూడా కారణాలు, అరుణ యిలాంటి పరిస్థితులలోపడడానికి ఏదిఏమైనా, నాకు చాలా సన్నిహితురాలైన అరుణ ఇలాంటి చిక్కుల్లో ఇరుక్కోవడం నాకు కూడా కష్టంగానే ఉంది. ఆమె నెలాగైనా ఇందులోంచి తప్పించాలి.

"దేవుడో స్టెన్సిల్ కట్‌చేసి, ఈమగాళ్ళనే కాపీన్ని తీసాడేమో అన్పిస్తుందే అరూ, ముఖ్యంగా పెళ్ళాం విషయం వచ్చేటప్పటికి మెజారిటీ అంతే; బహుశా మనం వాళ్ళ స్వేచ్ఛకి అడ్డు తగుల్తామనో, లేదా వాళ్లే విధంగా ప్రవర్తించినా మనం ఏమి చెయ్యలేమన్న ధీమానో, ఏదైనా గాని పెళ్ళాల్ని 'గ్రేంటెడ్'గా తీసుకోవడం చాలా మామూలు విషయం, మన దేశపు మగాళ్ళలో. భార్యను మోసంచేస్తూ నీతో స్నేహాన్ని పెంచుకుంటున్న అతని ప్రవర్తనేచెపుతుంది, అతనెలాంటివాడో"

"ఆమె ఒక తిరుగుబోతట, ఏదో క్లబ్ మెంబర్ కూడాను. రాత్రి ఎనిమిది దాటితేగాని కొంపకి చేరదుట, పాపం సారథి చాలా లోన్లీగా ఫీలవుతాడట."



'అతనంటే నా కెంతో ఇష్టమో తెలుసందే రాణీ! అతని దగ్గరున్న చిన్నిచిన్ని వస్తువులంటే తెగముద్దనుకో! పల్లెటూళ్ళో అతనికున్న చిన్నపాకా, అతని చిన్న కారూ, అతనికి బొంబాయి నగరంలో ఉన్న చిన్న ఫ్లాటూ..."




సారథిని నేనేమన్నా భరించలేనట్లుగా అంది అరుణ.

"అందుకని, నీ కంపెనీ కావాలంటున్నాడా, చూడు అరూ, అతని పెళ్ళాం ఒక తిరుగుబోతయినా, మీ ఆయన ఒక తాగుబోతు అయినా, లోకం వాళ్ళనేమీ అనదు. కానీ వాళ్ళే కారణం మీ స్నేహానికి అని మీ ఇద్దరూ సమర్థించుకుంటే సరిపోదు. ప్రతి వాళ్ళలోనూ ఏదో లోపాలుంటాయి. రవి సంగతే చూడు, ఎంతసేపూ తన ఫ్రెండ్స్ తన లోకం అంటాడేమోగాని, పరాయి ఆడదానివంక కన్నెత్తయినా చూడడు"

"పరాయివాళ్ళమాటఅటుంచు, తనునన్నే చూడడు"వ్యంగ్యంగా అంది అరుణ.

"నీకు నిజంగా మతి పోయిందే అరుణా. ఇది ఇంగ్లండ్ కాదు. భారతదేశం, అందులోనూ ఆంధ్రదేశం, సందు దొరికితే చాలు అవతల వాళ్ళని ఆడిపోసుకునే అంధదేశం. ఎక్స్ట్రా (extra) మారిటల్ రిలేషన్స్‌ని అర్థం చేసుకునేంత ఉన్నతంగా యింకా ఎదగలేదె మనం."

"పూర్వం అయితే ఏమోగాని, ఇప్పుడు మాత్రం, తనకికూడా, ఎవరయినా "ఫ్రెండ్" ఉంటే బాగుండును అనిపిస్తూంది."

"నీ ఆలోచన మందిపట్టేడుందినిన్నొక సైకియాట్రిస్ట్ దగ్గరికి తీసికెళ్ళాలిముందు. నే చెప్పినట్లు వింటావా నువ్వు," సీరియస్‌గా అడిగేసు.

"సారథిని కల్సుకోవద్దంటావు,అంతేగా" అరుణలో నిరుత్సాహం.

"అంతేకాదు. నువ్వు కొన్నాళ్ళు లీవు పడేసి యింటిలో వుండు."

"ఇంకా పిచ్చిపట్టిపోతుంది. అయినా లీవెక్కడ ఏడ్చింది"విసుక్కుంటూ అంది.

"లాస్ ఆఫ్ పే అవుతుంది. అంతేకదా! అదీ ఒకందుకు మంచిదే, మీ ఆయన ఒక్క జీతంతో సంసారం నెట్టుకొస్తూ, సరదాలు గడుపుకోవాలంటే కాదుగా, చచ్చినట్టు ఇంట్లో పడివుంటాడు. ఇంక నీకు పిచ్చిపట్టకుండా చిట్కా నేచెప్తా భోంచేసి కాసేపు పడుకో, ఆ తర్వాత ఎప్పట్నుంచో "షాల్" వేసుకోవాలను

కుంటున్నావుగా, అది మొదలుపెట్టు, వెర్రి, మొర్రి ఆలోచనలు మాని "ప్రాక్టికల్"గా బతకడం నేర్చుకో. రవేమంత మొండివాడుకాదు, మెల్లిగా నచ్చజెప్పు తన ఏబ్సెన్స్ నిన్నెంతగా బాధపెడుతున్నదీ-"

"ఏమోనే, నాకంత ఓపిక ఉందా అని, ఆయనకంటే ముందు నాకే కోపం, ఆ తర్వాత ఏడుపువచ్చేస్తాయి ప్రతి చిన్న విషయానికీ, అసలేం మాట్లాడలేను, యిదంతా సరే మరి సారథి" సందిగ్ధంగా ఆగిపోయింది.

"ఆ ఏమిటి సారథి, ఏం చెప్పాలనా, ఏదో ఒకటి చెప్పేయ్యి"

"చాలా 'హర్ట్' అవుతాడేమో," ఆమె అన్న 'ఆ' తీరే చెప్తూంది సారథంటే ఆమెకున్న యిష్టాన్ని.

"యూ జస్ట్ కాన్ట్ హెల్ప్ ఇట్ అరూ", నాలో సహనం పోతూంది, 'మతులెన్ని చెప్పినా వచన పక్కనే' అన్నట్లు, ఇంత చెప్పాక కూడా ఆమె మొదటికే రావడం పిచ్చి కోపాన్ని తెప్పిస్తుంది నాకు. "ఏం మీ ఆయన కంటే ఎక్కువగా ప్రేమిస్తున్నావా సారథిని"?

"ఎంత ధారుణంగా మాట్లాడుతున్నావే" ఇంక ఏడుపొక్కటే తరువాయి, "నాకిద్దరూ ఇష్టమే అనుకుంటాను" గొణిగినట్లుగా అంది.

"అనుకుంటాను! బాగానే ఉంది వరస, డోంట్ ఏక్టు లైక్ ఛైల్డ్ అరూ" మీది గమ్యంలేని స్నేహం, ఇదంతా ఇక్కడ కుదరదు.గాని నామాట విని సారథిని మర్చిపో, నేను వార్న్ చేయలేదని అనొద్దు తర్వాత. యిది యిలాగే సాగితే, అటు సారథినీ, ఇటు రవిని కూడా కోల్పోతావు నువ్వు. మనిషినిబట్టి మంచాలు మోస్తారే మనవాళ్ళు వాళ్ళని సమ్మడం అంత తెలివి తక్కువ యింకోటి లేదు. పెళ్ళి చేసుకున్నాం కాబట్టి తప్పదు కాబట్టి పిల్లలకోసమయినా మనకు అనుగుణంగా వాళ్ళని(భర్తల్ని) మార్చుకుందికి ప్రయత్నించాలి. సారథికి పెళ్ళాం అంటే చచ్చేంత భయంట, ఈ సంగతి ఆవిడకి తెలియనంత కాలమే, ఆతర్వాత నీ మొహం కూడా చూడడు. మొదట్లో నీకు కొంచెం కష్టం అనిపించవచ్చు తర్వాత అదే అలవాటయిపోతుంది లోకాన్నెదిరించి బతకడం కష్టమే' అందరూ కాకుల్లా పొడుస్తు, మన్నిపెత్తి చూపిస్తుంటే మనకు సుఖంగా ఉంటుందా చెప్పు. సారథికి క్లియర్గా చెప్పెయ్యి, నువన్నంత మంచివాడయితే తప్పకుండా అర్థం చేసుకుంటాడు. యింక వెళ్దాం పద, పీపుల మన్ని తగిలెయ్యముందే" మనీ బిల్ ఫోల్డర్లో పెట్టి చేను.

"చాలా థాంక్స్ సరూ, ఇప్పుడు నాకు కొంచెం శాంతిగాఉంది. నువ్వు చెప్పింది నేనెంతవరకూ ఆలోచించగలనోచూడాలి. తప్పకుండా ప్రయత్నిస్తాను." తనూ లేస్తూ అంది అరుణ. "సారథిని మరిచిపోవాలంటేనే బాధగా ఉంది ఐ లైక్ హిమ్ వెరీ మచ్"

"చెప్పాగా మొదట్లో అలాగే ఉంటుంది. ఎనీవే ఆల్ ది బెస్టు, మరి నేవెళ్ళతా." అంటూనే ఎంతవరకు ఈ విషయంలో అరుణ కృతకృత్యురాలవుతుందా అని ఆలోచిస్తూ నా టి.వి.యస్. 50 దగ్గరకు నడిచేను●